GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## పేదల కండ్లల్లో వెలుగు..

# ఉచిత కంటి వైద్య శిబిరాలు

### నేడు 13వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం...

- నియోజకవర్గ వ్యాప్తంగా సొంత ఖర్చుతో కంటి వైద్య శిబిరాలు...
- మొబైల్ ల్యాబ్ కం ఆస్పత్రి అందుబాటులోకి...
- ల్యాబ్ ఆన్ వీల్స్ తో ప్రజల వద్దకే వ్యాధి నిర్దారణ పరీక్షలు...
- నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణే నాకు ముఖ్యం....
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





9లో

**చౌటుప్పల్, మార్చి14, క్రైమ్ మిర్రర్ :**

మునుగోడు నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచన, తపనతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవ కార్యక్రమాలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి విస్తృతంగా చేపడుతున్నారు. ఇందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా సొంత ఖర్చుతో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి

# డ్రైనేజీల మధ్యలోనే కరెంట్ స్తంభాలు..!

- అభివృద్ధికి ఆటంకంగా నాసిరకం పనులు
- నేరేడుచర్ల మున్సిపాలిటీలో కోట్ల డెవలప్మెంట్ పనులకు కొరవడిన పర్యవేక్షణ
- ఇదే అదనుగా రెచ్చిపోతున్న కాంట్రాక్టర్లు!
- ధనార్జనే ధ్యేయంగా కాంట్రాక్టర్లు
- మంత్రి ఉత్తమ్ పుర అభివృద్ధి ఆశయాలకు తూట్లు
- నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- ఇలాగైతే పుర అభివృద్ధి కష్టమే అంటున్న నెటిజన్లు
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలి... పుర ప్రజలు

9లో



# ప్రశాంతంగా ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం

- మిర్యాలగూడలో 12 కేంద్రాల్లో నిర్వహణ
- 2,863 మంది విద్యార్థులు హాజరు ఒకరు గైర్హాజరు
- కట్టుదిట్టమైన భద్రత, 144 సెక్షన్ అమలు



9లో

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

-వెలంగిని గ్లోబల్ స్కూల్ 4వ వార్షికోత్సవం

-18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డా సురేష్

-పాఠశాల చైర్మన్ బాల సన్నీ రెడ్డి,

పధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ రెడ్డి



**చౌటుప్పల్ ,మార్చి 14, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం హనుమాన్ నగర్ కాలనీలోని వేలంగని గ్లోబల్ పాఠశాల నాలుగో వార్షికోత్సవాన్ని పాఠశాల చైర్మన్ బాలసన్ని రెడ్డి, ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుడ్డా సురేష్ మాట్లాడుతూ... విద్యార్థులను చదువుతోపాటు ఇతర అన్ని రంగాలలో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు పాఠశాల కృషి చేయడం అభినందనీయం అన్నారు. పాఠశాల స్థాపించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రిన్సిపల్ క్రాంతి కుమార్ ను అభినందించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తయారు చేయాలని సూచించారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షఅతిరేకాలతో అభినందించారు. అనంతరం సంస్థ నిర్వాహకులు బాల సన్నీ రెడ్డి, క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ... విద్యతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి, మౌనిక, శ్రీలత, నీరజ,ప్రగాణ్య,పూజిత, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా భారతి హై స్కూల్ విస్తరణ భవనానికి శ్రీకారం

విద్యార్థులకు మెరుగైన సదుపాయాల కోసం విస్తరణ భవనం

ఆదర్శ్ రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనుల ప్రారంభం



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 14:** పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం బ్రాంచ్‌లోని విద్యా భారతి హై స్కూల్ లో కొత్త విస్తరణ భవనం నిర్మాణ పనులను శనివారం పటాన్‌చెరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి మరియు భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. విద్యా భారతి సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ విద్యా భారతి హై స్కూల్‌లో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ విస్తరణ భవనం నిర్మాణ పనులను చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ భవనం నిర్మాణంతో పాఠశాలలో తరగతి గదులు మరియు ఇతర సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, భారతీ విద్యా సమితి అధ్యక్షులు ఏ. దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్‌బి. అవధానులు, కార్యదర్శి గల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవి, సబ్ కమిటీ అధ్యక్షులు ముకుంద రెడ్డి, ఎల్‌ఐజీ వీబీహెచ్‌ఎస్ స్కూల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీహెచ్‌ఈఎల్ వీబీహెచ్‌ఎస్ స్కూల్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ గౌడ్ మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్‌తో పోయిన మొబైల్ ఫోన్ల రికవరీ

బాధితులకు పోగొట్టుకున్న ఫోన్లను అందజేసిన ఎస్.ఐ జె.శ్రీధర్




**రామకృష్ణాపూర్: మార్చి 14 (క్రైమ్ మిర్రర్) :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన మొబైల్ ఫోన్లను పోలీసులు సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా గుర్తించి రికవరీ చేశారు. రికవరీ చేసిన ఐదు మొబైల్ ఫోన్లను వారి యజమానులకు అందజేశారు. పోయిన ఫోన్లు తిరిగి పొందడంతో యజమానులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ జె. శ్రీధర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో కృషి చేసిన సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ పీసీ ఎం. అఖిల్‌ను అభినందించారు. అలాగే రికవరీలో సహకరించిన ఐడీ పార్టీ సిబ్బంది హెచ్‌సీ కె. జంగు, పీసీ వెంకటేష్‌లను ప్రశంసించారు.సీఈఐఆర్ పోర్టల్‌ను భారత టెలికమ్యూనికేషన్స్ శాఖ ప్రవేశపెట్టిందని తెలిపారు. మొబైల్ ఫోన్ పోయినప్పుడు, దొంగిలించబడినప్పుడు ఐఎంఈఐ నంబర్ ద్వారా ఈ పోర్టల్‌లో నమోదు చేసి బ్లాక్ చేయవచ్చున్నారు. ఒకసారి బ్లాక్ చేసిన తర్వాత ఆ మొబైల్ ఫోన్ దేశంలోని ఏ నెట్‌వర్క్‌లో కూడా పనిచేయదని పేర్కొన్నారు. దీని ద్వారా పోలీసులు మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేయగలుగుతున్నారని వివరించారు.ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకుని సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు సూచించారు.





# అనుమతి లేని బోర్ బావి మూసి వేయాలి

**తుంగతుర్తి (క్రైమ్ మిర్రర్) :** ఇప్పటికే ఉన్న బావి సమీపంలో కొత్తగా బోర్ బావి తవ్వడం వల్ల భూగర్భ జలాలు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలలోకి మద్దిరాల మండలం గుట్ట కింది తండా గ్రామానికి చెందిన బానోతు లింగన్న, మల్సూర్ తన వ్యవసాయ భూమిలో సుమారు 40 సంవత్సరాల క్రితం బావిని తవ్వించారు. శుక్రవారం రాత్రి సమయంలో తన బావికి అతి సమీపంలో ఉన్న రైతు నేనావత్ రాజేష్ ఎలాంటి అనుమతులు లేకుండా బోర్ బావి తవ్వించాడు. ఈ నేపథ్యంలో బావి దగ్గరే మరో బోర్ బావి తవ్వించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత రైతు బానోత్ లింగన్న భానోత్ మాల్సూర్ కోరుతున్నారు. భూగర్భ జలాలను సంరక్షించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న (వాల్టా చట్టం) ప్రకారం ఒక బోర్‌కు సమీపంలో మరో బోర్ తవ్వడం నిబంధనలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.ఇప్పటికే ఉన్న బోర్ బావి పక్కనే అనుమతి లేకుండా మరో బోర్ బావి తవ్వడంతో సమీప రైతులు, అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఉన్న బోర్లలో నీటి మట్టం తగ్గి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వారు అంటున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తండా వాసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ శాంతి కొరకు యుద్ధం ఆపాలని ప్రత్యేక ప్రార్థనలు

**కోదాడ మార్చి 14 ( క్రైమ్ మిర్రర్ ):** స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలోని 40 రోజుల ఉపవాస ప్రార్థన దీక్షలో భాగంగా 22వ రోజు ప్రపంచంలో శాంతిని కోల్పబడాలని అమెరికా ఇరాన్ యుద్ధం ఆగిపోవాలని పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మిడిలిస్ట్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల వల్ల ప్రపంచ దేశాలు నిత్యావసర సరుకుల విషయాల్లో ఆరోగ్య విషయాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మానవతా దృక్పథంతో విదేశాల మధ్య యుద్ధం ఆగిపోవాలని ప్రపంచ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు,ఈ ప్రత్యేక ప్రార్థన కూడికలో పెద్దలు స్త్రీలు పిల్లలు యవనస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో కోటయ్య జాను జగ్గు నాయక్ శారా మోజస్ రాంబాబు మౌనిక సువార్తమ్మ గురమ్మ సలోమి సునీత తదితరులు పాల్గొన్నారు



# కాళేశ్వరం లో హనుమాన్ దీక్షలు



సుమారు ఐదు వందల మంది హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు

జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కాళేశ్వరం గ్రామం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామంలో హనుమాన్ మాలధారణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కాళేశ్వరంలోని విరాంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు దాదాపు ఐదు వందల హనుమాన్ భక్తులు అర్ధమండల (21రోజుల..) దీక్షలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ హనుమంతుడు అంటే అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, మరియు వినయానికి నిలువెత్తు రూపం. ఆయన శివుని 11వ రుద్రావతారం, ఏడుగురు చిరంజీవులలో ఒకరైన ఆంజనేయుడు, శ్రీరామ కార్యసాధకుడిగా, బుద్ధిమంతుడిగా, మరియు భక్తుల కష్టాలను తొలగించే సంకటమోచనుడిగా కీర్తించబడతాడు అని అన్నారు. హనుమాన్ దీక్ష 21 రోజులు ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రక్రియ. ఈ దీక్షను హనుమంతుడి అనుగ్రహం పొందడానికి చేస్తారు. 21 రోజుల పాటు చేసే ఈ దీక్షలో భక్తులు కొన్ని నియమాలను పాటిస్తారు.

- నియమాలు:
- శాకాహారం తీసుకోవడం
- మంత్ర జపం, పూజలు చేయడం
- హనుమాన్ చాలీసా పఠనం
- సాత్విక జీవనం గడపడం
- ఫలితాలు:
- హనుమంతుడి అనుగ్రహం
- భయాలు, ఆందోళనలు తొలగిపోవడం
- ఆరోగ్యం, ఐశ్వర్యం, విద్య వృద్ధి చెందడం

# స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(గుట్ట)కు నూతన చైర్మన్‌గా డా. కూరపాటి ప్రదీప్ కుమార్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా:** ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (గుట్ట) చైర్మన్‌గా ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శనివారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎండోమెంట్ అధికారి సమత, ఈవో జగన్మోహన్ రావు సమక్షంలో అధికారికంగా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, నిర్వహించి దేవస్థానం చైర్మన్‌గా డా. ప్రదీప్ కుమార్ తో పాటు ఇతర సభ్యులు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులుగా కర్నాటి రాధిక, చిన్ని మధుసూదన్ రావు, చల్లా మధుసూదన్ రావు, మోర్ల శ్రీనివాస్, మందడపు సాయి వెంకటకృష్ణ, కొల్లా నాగేందర్, చారుగుండ్ల



రవికుమార్, పంతం సీతారాములు, శనగవరపు ప్రసాద్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**చౌటుప్పల్,మార్చి 14,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం 5-00 లకు సుప్రభాతం, 8-00 లకు గణపతి పూజ, 8-30 ని లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం, సహస్రనామ పుష్పార్చన ఉదయం 9-30 ని లకు ధ్వజారోహణం, హోమాము అలాగే మధ్యాహ్నం 1-00 గంటకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలక రాజు నాగరాజు,సహాయ కార్యదర్శి ఉప్మాగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,సంస్కృతిక కార్యదర్శులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శ్రీశైలం,ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్క జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు,ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్తా,గుజ్జల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసిన వెదిరె బ్రదర్స్

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలములోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వెదిరె బ్రదర్స్, వెదిరె మేఘా రెడ్డి ,వెదిరె విజేందర్ రెడ్డి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు..గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు కొంపల్లి నుండి మునుగోడులోని పరీక్ష కేంద్రానికి ఈ సంవత్సరం కూడా రవాణా సదుపాయం కల్పించడం జరుగుతుంది..వెదిరె బ్రదర్స్ మాట్లాడుతూ విద్యార్థులు అధైర్య పడకుండా , పరీక్షలు రాసి తల్లితండ్రులకు , చదువుకున్న పాఠశాలకు, ఊరికి పేరు వచ్చేలా, జిల్లా స్థాయిలో నిలబెట్టాలని కోరారు.

## మునుగోడులో పరీక్ష కేంద్రం సందర్శించిన కలెక్టర్ చంద్రశేఖర్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎగ్జామినేషన్ రూములను పరిశీలించారు. అవకతవకలు జరుగకుండా చూడాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు..

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**రామకృష్ణాపూర్, మార్చి 14 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 289 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఉదయం 8 గంటలకే విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, హాల్ టికెట్లను పరిశీలించిన అనంతరం మాత్రమే పరీక్షా హాలుల్లోకి అనుమతించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యాశాఖ ఆధ్వర్యంలో తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కేంద్రాల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమలు చేశారు. మొదటి రోజు పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# ఆడపడుచు పెళ్లికి ఏ జే ఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనిపహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బోయ శారద,స్వామిల కుమార్తె అనూష వివాహ వేడుక ఎం ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకి 10,000/వేల రూపాయలు ఆడపడుచు పెళ్లి కానుకగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు గ్రామ యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెంట వేస్తున్న చెత్తను తొలగించాలి

- చెత్తను తొలగించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి
- సిపిఎం డిమాండ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం రోడ్డు వెంట వలిగొండ ఒకటో వార్డు గణేష్ నగర్ చివర్లో వేస్తున్న చెత్తను వెంటనే తొలగించాలని చెత్తను వేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.దాసిరెడ్డిగూడెం వెళ్ళే రోడ్డు పక్కన వేస్తున్న చెత్త వల్ల డంపింగ్ యార్డ్ గా మారిన ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ ఒకటో వార్డు చివర్లో గణేష్ నగర్ కాలనీ నుండి దాసిరెడ్డిగూడెం వెళ్లే మెయిన్ రోడ్డు వెంట చెత్తను వేయడం వల్ల కోతులు కుక్కలు ఆ ప్రాంతంలో సంచరిస్తూ అటువైపు దాసిరెడ్డిగూడెం,రేపాక, కంచనపల్లికి వెళ్లే ప్రయాణికులను ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మరోవైపు దుర్గంధమైన వాసన తో వారు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెత్తను తొలగించి చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు సిపిఎం దాసిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి,పాలోజు శంకరాచారి,దాసి రెడ్డి గూడెం గ్రామస్తులు అప్పిడి వెంకట్ రెడ్డి, అనిల్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీల్లో young india Institute of elcellence(YIIoE) పేద విద్యార్థులకు జేఈఈ, నీట్, లాసెట్ తదితర ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

- జిల్లాలో మూడు కేజీబీవీల ఎంపిక

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించే అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) "ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్" కార్యక్రమాన్ని అమలు చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

జిల్లాలో ప్రస్తుతం మొత్తం 20 కేజీబీవీలు ఉన్నాయి. ఈ విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన జరుగుతోంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, వంటి కోర్సులు అందుబాటులో ఉండగా, సుమారు 6262 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులే. కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో లభించే స్థాయి బోధనను ఈ విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతోంది.

ఈ నేపథ్యంలో బిజినపల్లి కేజీబీవీలో సిఎల్ఏటి, వెల్దండ కేజీబీవీలో నీట్, నాగర్ కర్నూల్ కేజీబీవీలో ఐఐటి/జేఈఈ శిక్షణ కోర్సులతో నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు కేజీబీవీలను ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (×శీజు)గా ఎంపిక చేశారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుతో పాటు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించి నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. జేఈఈ, నీట్, ఎప్సెట్, లాసెట్, అగ్రికల్చర్, సీఏ వంటి కోర్సులకు సంబంధించి విద్యార్థులను సిద్ధం చేయనున్నారు. ఎంపికైన కేజీబీవీల్లో ప్రత్యేకంగా కోర్సుల వారీగా శిక్షణ అందించనున్నారు. ఒక కేజీబీవీలో ఐఐటీ, జేఈఈ పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇవ్వగా, మరో కేజీబీవీలో నీట్, ఎప్సెట్, అగ్రికల్చర్ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఉంటుంది. మరో కేజీబీవీలో కామన్ లా ఎంట్రెన్స్ టెస్ట్ (లాసెట్)కు సంబంధించి శిక్షణ అందించనున్నారు. దీనివల్ల విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కోర్సుల్లో ముందుకు వెళ్లేందుకు మరింతగా మార్గం సుగమం అవుతుంది. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయ సదుపాయం, స్టడీ మెటీరియల్, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, ఎన్సీసీ, ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి, ఆయా విషయాల్లో అనుభవం ఉన్న విషయ పరిజ్ఞానం ఉన్న నిపుణులను




నియమించి బోధన అందించనుంది. విద్యార్థులు పూర్తి స్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక అకడమిక్ ప్రణాళికను అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమం కింద ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. పదో తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణ మార్చి 16 నుండి ప్రారంభమై ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుంది. అనంతరం మే 5న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ఆయా సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాల్లో ప్రవేశం కల్పించనున్నారు.దఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను సమగ్రంగా అందించనున్నారు. విద్యార్థులు మహబూబ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లకుండా నాగర్ కర్నూల్ జిల్లాలోనే నాణ్యమైన కోచింగ్ పొందే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో మంచి స్థాయికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

**రాత పరీక్ష ద్వారా ఎంపిక**

–శోభారాణి కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని, నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వం జిల్లాలోని మూడు కేజీబీవీలను¯××శీజు (యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్)ఎంపిక చేసింది. వీటి లో జేఈఈ, నీట్, లా సెట్ తదితర ప్రవేశ పరీక్షలకు గాను విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. రాత పరీక్షల ద్వారా విద్యార్థు లను ఎంపిక చేయడం జరుగుతుంది. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

# జిల్లాలో ఎల్ పి జి గ్యాస్ కొరత లేదు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 14, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలో గృహ అవసరాలకు ఎల్పిజి గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎల్.పి.జి. గ్యాస్ కొరత లేదని, రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం కాదని, తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు.జిల్లాలో గృహ వినియోగానికి అవసరమైన ఎల్.పి.జి. గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, గ్యాస్ ఏజెన్సీల ద్వారా సిలిండర్ల సరఫరా నిరంతరంగా జరుగుతోందని తెలిపారు.



ఎక్కడైనా సిలిండర్ల కొరత ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైనంత గ్యాస్ నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అనవసరంగా ఎక్కువ సిలిండర్లు బుక్ చేసుకోవడం లేదా నిల్వ చేసుకోవడం చేయవద్దని కోరారు.ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఆసుపత్రి లలో, రెసిడెన్షియల్ హాస్టల్స్, విద్యా సంస్థలలో ఎలాంటి కొరత లేదని తెలిపారు.

## పిట్లంలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లంలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా శనివారం ప్రారంభమయ్యాయి. పరీక్ష సిబ్బంది విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి,విద్యార్థులకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.పరీక్ష కేంద్రం వద్ద ఎవరు కూడ రాకుండ పోలీసులు కాపలగ ఉన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎక్కడా కూడ ఎటువంటి ఇబ్బందులు లేకుండ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్ష కేంద్రాల వరకు సాగనంపారు.

## మునుగోడులో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడులో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యావి. మునుగోడు మండల వ్యాప్తంగా మొత్తం 413 మంది విద్యార్దులకు 412 మంది హాజరు కాగా ఒక్కరు గైర్హాజరు అయ్యారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడకుండా ముందే చెకింగ్ చేసి పరీక్ష హాల్ లోపడికి పంపారు. .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మందికి 220 మంది హాజరు కాగా,సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 193 మంది విద్యార్దులకు 1 రూ గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం తెలిపారు.. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## మందమర్రిలో ఉచిత వైద్య శిబిరం



**మందమర్రి, మార్చి 14:( క్రైమ్ మిర్రర్):** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మందమర్రి మున్సిపాలిటీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. రాపాక రమేష్ ఆధ్వర్యంలో డా. మనసా, ఆయుర్వేద వైద్యురాలు డా. నీరజతో పాటు వైద్య బృందం మున్సిపల్ పారిశుద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షల కోసం రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. అలాగే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్య సిబ్బంది ఆరోగ్యం ముఖ్యమని, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ. వసంత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపీకృష్ణ, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఎ. రఘురాం, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టమ్ మేనేజర్ ఎ. శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలి: మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ

- ఇల్లందు క్లబ్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ప్రోత్సాహం ఉంటే అద్భుతాలు సృష్టిస్తారు: సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ

**మందమర్రి, మార్చి 14 (క్రైమ్ మిర్రర్):** మహిళలకు సరైన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణిస్తారని మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ అన్నారు. శనివారం మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ దేశంలోని అత్యున్నత పదవుల నుండి సాధారణ ఉద్యోగాల వరకు మహిళలు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థలో కూడా మహిళలు వివిధ విభాగాల్లో, అండర్ గ్రౌండ్ విధుల్లో సైతం సమర్థంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు పని ప్రదేశాల్లో భద్రతకు యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అనంతరం సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలు నేడు కేవలం ఇంటికే పరిమితం కాకుండా వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తే మరింత గొప్ప విజయాలు సాధించగలరని



అన్నారు.వేడుకల్లో భాగంగా సేవా సభ్యులు, జీఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముందుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. అలాగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై అవగాహన కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జీఎం ఎన్. రాధాకృష్ణ, సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం (పర్సనల్) అశోక్, సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, డివై ఫైనాన్స్ మేనేజర్ సరిత, లేడీస్ క్లబ్ ట్రెజరర్ కవిత, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సమితి సభ్యులు, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, మార్చి 14, క్రైమ్ మిర్రర్ :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనలమేరకు, సంస్థ కార్యదర్శి వి.మాధవి లత శనివారం చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించి, చౌటుప్పల్ పోలీసు యంత్రాంగముతో చౌటుప్పల్ కోర్టు హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... ఈనెల మార్చి 28 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై తగిన చర్యలు తీసుకోవాలని, చౌటుప్పల్ కోర్టు పరిధిలో అత్యధిక కేసులు పెండింగులో ఉన్నందున అధిక మొత్తములో రాజీ పడదగు కేసులును పరిష్కరించేలా పోలీసువారు పూర్తి సహకారం అందచేయాలని వారు తెలిపారు. దీనికై ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి రాజీకి ఆమోదయోగ్యమైన అన్ని కేసులలో లోక్ అదాలత్ నోటీసులు అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రి సిట్టింగ్స్ ద్వారా కేసులలోని ఇరుపక్షాల మధ్య రాజి కుదిరించవచ్చని, ఈ వెసులుబాటును కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణపై కోర్టు పరిధిలోని ప్రతీ మారుమూల గ్రామములో ప్రజలకు సమాచారం అందేలా, వారిని చైతన్య పరిచేవిదంగా తగిన ప్రచారం చేయాలని, ఈ లోక్ అదాలత్



నిర్వహణను నిరంతరం మరా శ్రీ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు పర్యవేక్షిస్తూ తగిన సూచనలు అందచేస్తున్నారని, ఈ లోక్ అదాలత్ ద్వారా అధిక కేసుల పెండింగును తగ్గించటమే కాకుండా సంఘంలో ప్రజలు స్నేహ పూర్వక వాతారణం పెరుగుతుందని తెలిపి జాతీయ లోక్ అదాలత్ 28 వ తేదీ దాకా ప్రతీ రోజు కక్షిదారులు తమ కేసులును పరిష్కారం చేసుకునేలా వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యాక్రమములో పాల్గొన్న పోలీసువారికి తగిన సూచనలు చేసారు. ఈ సమావేశములో చౌటుప్పల్ డి.ఎస్.పి మధుసూధన్, చౌటుప్పల్ సిఐ మన్మథకుమార్, నారాయణపూర్ సి.ఐ రాములు,ఎక్సైజ్ సి. ఐ బాలోజీ నాయక్, ఎస్. ఐలు, ట్రాఫిక్ మరియు పోలీసు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# చిన్నారుల మధ్య మాద్రి పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలు

- చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసిన నాయకులు
- అమీన్‌పూర్‌లో ప్రత్యేక భోజన ఏర్పాటు
- పృథ్వీరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన చిన్నారులు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 14:** పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే మాద్రి పృథ్వీరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్‌లోని మహిమా మినిస్ట్రీస్‌లో ఎంపిఆర్ యువసేన సభ్యులు ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధు హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి ప్రత్యేకంగా భోజనాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారులతో కలిసి ఆనందంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు మాద్రి పృథ్వీరాజ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సమాజ సేవలో ముందుండే నాయకుడిగా ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఆర్ యువసేన సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో కనువిందు చేస్తున్న హస్తకళలు..

హైటెక్ సీటీ క్రైమ్ మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్పత్తుల ఎక్సిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. బాతిక్ పెయింటింగ్, కలంకారీ పెయింటింగ్, మధుబని పెయింటింగ్, టెర్రకోట జ్యువలరీ, వెదురు బుట్టలు, మరిఎన్నో హస్తకళా ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి ఇంద్రాణి మరియు ఉదయ్ కృష్ణ తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలో నటేశ కౌతం, కామాక్షి స్తుతి, కొలువైతివారంగా సాయి మరియు మరకతమణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. భరతనాట్య ప్రదర్శనలో శ్రీమతి రమ్య ప్రదీప్, డాక్టర్ ఆనంద్ మీనన్, శారణ్య లు తమ భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, అర్ధనారీశ్వర అష్టకం, ఆంజనేయ కీర్తనం, అన్నమయ్య కృతి, దేవి స్తుతి మరియు అభంగ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు శ్రీమతి చైతన్య కుసుమ ప్రియ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# హోప్ ఫౌండేషన్ సేవలు భేష్....

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావుడ.

చందానగర్ క్రైమ్ మిర్రర్ : హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్బంగా అభినందనలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు అన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 175వ వారం అన్న ప్రసాద కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు, యువనాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్బంగా రాఘవ్ రావు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ కొండ విజయ్ కుమార్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సుబ్లేడ్ పి హెచ్ సి హాస్పిటల్ లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోనీ పి హెచ్ సి హాస్పిటల్ సమస్యలు ను పట్టించుకునే నాధుడు లేడని ప్రధానంగా హాస్పిటల్లో రెండో మెడికల్ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయాలని స్టాఫ్ నర్స్ ను నియమించాలని ఎఫ్.ఎల్.ఓ ఎంఎన్ఓ అట్లాగే ఆయుష్ డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని సూపర్వైజర్ ని నియమించాలని హెల్త్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని హాస్పిటల్ చుట్టు ప్రహరీ గోడలు నిర్మించాలని మీటింగ్ హాల్ నిర్మించాలని కోరుతూ పెద్ద ఎత్తున హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్టీ బషీరుద్దీన్, సిపిఎం మండల కాదు కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద ప్రజలకు వైద్యం అందించడం కోసం ఏర్పడ్డటువంటి హాస్పిటల్లో సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందని రోజు రోగులు చాలా మంది వస్తున్నప్పటికీ సరైన పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ యొక్క సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన



చేస్తామని హెచ్చరించారు అనంతరం డిఎంహెచ్వో కు ఫోన్ చేసి సమస్యలను తెలియజేశారు ఆయన స్పందించి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వశీకంగు వీరన్న దాసరి మహేందర్ శాఖ కార్యదర్శి పోలుపొంగు ముత్తయ్య బాలు తుళ్లూరు నాగేశ్వరరావు రాము వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 16న యువజన కాంగ్రెస్ తలపెట్టిన పార్లమెంటు ముట్టడికి తరలిరండి

- యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పిలుపు
- ముఖ్య అతిథిగా హాజరై ఛలో డిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ఢిల్లీలో తలపెట్టిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ యువజన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై ఛలో డిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని రైతుల పొట్ట కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందం చేసుకొని అమెరికా నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల ఎత్తివేసి భారతదేశంలో ఉన్న రైతులను రోడ్డున పడేవేసిందని ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సిందిగా భారతదేశంలోని ప్రతిపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు నిలదీసిన మోడీ ప్రభుత్వంలో చలనం లేదని, ఈ విషయంపై నిత్యం పోరాటాలు చేస్తున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ కార్యకర్తలపై మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కేసులు బనయించడమే పనిగా



పెట్టుకొని ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుందని అయినప్పటికీ దేశ ప్రజల హక్కులను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ఈరోజు భారతదేశంలో ఉన్న రైతుల పక్షాన పోరాడుతూ అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ భారత్ మరియు అమెరికా యొక్క చీకటి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని పార్లమెంటు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ తెలియజేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని ఢిల్లీ బయలుదేరుతున్నట్టు తెలియజేశారు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో భాగస్వామి అవ్వాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో అంజనీ కుమార్, బాలగంగాధర్, ఆదర్శ్, హృదయ్ కిరణ్, బెల్లం సాయి తేజ, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయి తేజ, ఖైసర్, యశ్వంత్, యడ్లపల్లి తరుణ్ మరియు యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు...

# మాతృదేవోభవ ఆశ్రమ భవన నిర్మాణానికి లక్ష 25 వేల ఆర్థిక సాయం ప్రకటించిన కళ్లెం నిరంజన్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మాతృదేవోభవ అనాధ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి బాలాపూర్ వాస్తవ్యులు బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి వారి తండ్రి కీర్తిశేషులు కళ్లెం సుదర్శన్ రెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా మాతృదేవోభవ అనాధాశ్రమంలో ఆశ్రమ వాసులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అదేవిధంగా భవన నిర్మాణంలో ఒక రూమ్ నిర్మాణం కోసం 1,25,000 రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గిరి మాట్లాడుతూ బాలాపూర్ బడంగ్పేట్ చుట్టుపక్కల ఉన్నటువంటి మానవత హృదయులు దాతలు కూడా స్పందించి పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, కుటుంబ సభ్యుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు ఉన్నప్పుడు భవన నిర్మాణం కోసం ఒక రూం కోసం రూపాయలు 1,25,000



సహాయం అందిస్తే అభాగ్యుల సొంతగూడు కల నెరవేరుతుంది, విరాళాలు అందించిన వారి పేర్లు భవనంలో ఫోటోతో శిలాఫలకం మీద చెక్కించబడి శాశ్వతంగా ఉంచబడతాయి, కావున దాతలు స్పందించి ఆశ్రమానికి మీకు తోచిన సహాయం అందించగలరని కోరారు.

# బిఆర్ఎస్ ను వీడి బిజెపిలోకి భారీగా చేరికలు

**బిజెపి చేస్తున్న రాజీలేని పోరాటం ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది : ఎన్ రామచందర్ రావు**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ జిల్లెలగూడ 59వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహ్మా రెడ్డి, ఫెడరేషన్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో వంటేరు నర్సింహ్మా రెడ్డి టీమ్ చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వంటేరు నర్సింహ్మా రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి చేస్తున్న రాజీలేని పోరాటం ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తున్న భారతీయ జనతా పార్టీ పట్ల వివిధ వర్గాల ప్రజలు ఆసక్తి చూపుతున్నారని నేడు మహేశ్వరం నియోజకవర్గం నుండి ఇంత భారీ ఎత్తున పార్టీలో చేరడం శుభ పరిణామమని రాబోయే రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ తరహాలో మంజీరా నదిని రక్షించాలి

- ప్రత్యేక పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి : మెట్టు శ్రీధర్
- మంజీరా నది కాలుష్యంపై మెట్టు శ్రీధర్ ఆందోళన
- మూసీ తరహాలో మంజీరా పరిరక్షణకు ప్రత్యేక బోర్డు కావాలి
- నక్కవాగు ద్వారా మంజీరాలోకి చేరుతున్న కలుషిత నీరు
- నిజాం సాగర్ భవిష్యత్తుపై ఆందోళన
- పటాన్‌చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెంటనే ప్రారంభించాలి
- ఆర్టికల్ 21 ప్రకారం స్వచ్ఛమైన పర్యావరణం హక్కు
- నీటి కాలుష్య నివారణ చట్టం కఠినంగా అమలు చేయాలి
- ప్రభుత్వం స్పందించకపోతే గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్తామమని హెచ్చరిక



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 14:** హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని, అదే తరహాలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల జీవనాధారమైన మంజీరా నదిని కూడా కాలుష్యం నుంచి రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. గోదావరి ఉపనది అయిన మంజీరా నది ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్షలాది మంది ప్రజలకు సాగు మరియు తాగునీటి ప్రధాన ఆధారమని ఆయన పేర్కొన్నారు. భావితరాలకు ఉపయోగపడే ఈ నదిని కాపాడుకోవడం ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాలాల ద్వారా వచ్చే మురుగు నీరు, పారిశ్రామిక సంస్థల నుంచి విడుదలయ్యే రసాయన వ్యర్థాలు నక్కవాగు ద్వారా ఇస్మాయిల్ ఖాన్‌పేట్ ప్రాంతం వద్ద మంజీరా నదిలో కలుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీరు చివరకు కామారెడ్డి జిల్లా పరిధిలోని నిజాం సాగర్‌లోకి చేరుతోందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే మంజీరా నది భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. హైదరాబాద్‌లో చెరువులు, కుంటలను రక్షించేందుకు ప్రత్యేక సంస్థలు ఏర్పాటు చేసినట్లే, మంజీరా నది కాలుష్య సమస్యపై కూడా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాలుష్య ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం పటాన్‌చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇప్పటికీ పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలుష్య బాధితులకు తక్షణమే పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి జీవించే హక్కుతో పాటు స్వచ్ఛమైన పర్యావరణం పొందే హక్కు కూడా ఉందని ఆయన గుర్తు చేశారు. అలాగే నీటి కాలుష్య నివారణ చట్టం1974ను కఠినంగా అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మూసీ నది తరహాలోనే మంజీరా నది పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, లేకపోతే గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించేందుకు వెనుకాడమని మెట్టు శ్రీధర్ హెచ్చరించారు.

# శ్రీలత దావన్ రచించిన 'నిశ్శబ్ద ప్రయాణం' పుస్తకావిష్కరణ

**పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు సాహితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ మహిళ ఎక్సలెన్స్ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత, కవయిత్రి శ్రీలత దావన్ రచించిన 'నిశ్శబ్ద ప్రయాణం' పుస్తకాన్ని శనివారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ , తెలుగు భాష సాంస్కృతికశాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీలత దావన్ తన లోని వేదనని భావోద్వేగంతో రాసిన కవిత చాలా చక్కగా ఉందని పేర్కొన్నారు. ఈ పుస్తకం ద్వారా మహిళలో దాగి ఉన్న మానసిక వేదనని బయటపెట్టిందన్నారు. శ్రీలత దావన్ భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించి మరింత రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు పిల్లలమర్రి రాములు,కుసుమ రాధా,చిలుక భాస్కర్, గిన్నారపు ఆదినారాయణ, డాక్టర్ సుదర్శన్ బాలబోయిన, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 14:** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సాపూర్‌లో పార్టీ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, క్రిస్టియన్, మైనార్టీ నాయకులకు, జనసేన సైనికులకు, వీరమహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోలియ దాసరి కృష్ణవేణి, లక్ష్మి, విజయ్, కుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు.

# రోడ్డు భద్రతపై పోలీసుల దృష్టి.. డ్రైవర్లకు అవగాహన...




**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ లో నీ 100 ఫీట్ జంక్షన్ లో శనివారం నాడు డ్రైవర్లు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ.. వేగ నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, రోడ్డు ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలు, మొబైల్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సీట్‌బెల్ట్‌హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై వివరించారు. పాదచారులు, ఇతర వాహనదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తూ రక్షణాత్మక డ్రైవింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎచ్ ఓ శ్రీధర్ కుమార్, ఎస్ ఐ లు టీవీ రావు, రాములు తదితరా సిబంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ బలోపేతం, బడంగ్ పేట్ అభివృద్ధి, జిహెచ్ఎంసి ఎన్నికల గురించి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో చర్చించిన గుడ్ల శ్రీనివాస్, పుట్టగళ్ల జగన్. **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలంగాణలో తొలి విజయం నేరేడుచర్ల నుంచే
- తెలంగాణలో జనసేన పార్టీ అధికారం దిశగా పనిచేస్తాం
- హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు



**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నేరేడుచర్ల మండల కేంద్రంలో హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లో శనివారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన కూడలి లో కేక్ కట్ చేసి,కార్మికులకు,విద్యార్థులకు, పట్టణ ప్రజలకు బిర్యానీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వర రావు మాట్లాడుతూ...జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 సంవత్సరం లోకి అడుగు పెట్టిందన్నారు.గత ఎన్నికలలో పవన్ కళ్యాణ్ 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు అని అన్నారు.అదే విధంగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కూడా నేరేడుచర్ల నుండే విజయం సాధించారని అన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణ లో అధికారం దిశగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్రాజు శ్రీను, అనిల్ నాయుడు, లింగయ్య, సాయి, చరణ్, రాకేష్ నాయుడు, గంట సైదులు, నరేందర్, పండు, అఖిల్, గణేష్, వినయ్, భార్గవ్, బద్రి, నజీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మరింత పటిష్ట దిశగా అడుగులు

- ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రైతుబజార్ అడ్డా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజుహాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆటో కార్మికులు సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు. బి.ఆర్.టి. యు ఆటో యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలబడుతుందని, ఆటో కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐక్యంగా పని చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని పగడాల నాగరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఎండివై పాషా, ఆటో యూనియన్ జిల్లా నాయకులు షేక్ సత్తార్ మియా, దడవాయి సంఘం అధ్యక్షులు కుమార్, ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు స్వామి, షేక్ కలీం, శ్రీనివాసరావు, జానీ భాయ్, రైతుబజార్ అడ్డా కమిటీ సభ్యులు తాటి వెంకటి (అధ్యక్షులు), అడ్డ వైస్ ప్రెసిడెంట్ పాషా, అడ్డ కార్యదర్శి జిలాని, జాయింట్ సెక్రటరీ నాని (నరేందర్), కోశాధికారి నాగరాజు, కమిటీ మెంబర్లు షరీఫ్ షేక్, షేక్ నన్నే, ఏ రవి, ఎండి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** గ్యాస్ సిలిండర్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నకిలీ వాట్సాప్/ఎస్ఎంఎస్ లింకులు, తక్షణ డెలివరీ ఆశ చూపి అడ్వాన్స్ డబ్బులు అడగడం, కేవైసీ అప్‌డేట్ పేరుతో ఓటిపి అడగడం వంటివి మోసపూరిత చర్యలలో నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలి, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గ్యాస్ కొరత ఉందని, వెంటనే బుక్ చేసుకోండి“ అని వచ్చే సందేశాలు లేదా వాట్సాప్ లింకులను నమ్మవద్దని, ఇవి వ్యక్తిగత వివరాలను, డబ్బును దొంగిలించడానికి పన్నే పన్నాగంగా గ్రహించాలన్నారు. గ్యాస్ సిలిండర్‌ను అధికారిక మొబైల్ యాప్‌లు, ఏజెన్సీ వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలన్నారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ మోసపోతే, వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని, cybercrime.gov.in లో రిపోర్ట్ చేయాలన్నారు.

# పెంచిన ఆస్తి పన్ను వెంటనే తగ్గించాలి - వై విక్రమ్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం నగరంలో 2013 సంవత్సరం కి ముందు కట్టిన ఇళ్లు మరియు బిల్డింగ్స్ పై ఆస్తి పన్ను పెంచడం తో పాటు ప్రయివేటు సంస్థకు ఇచ్చి అడ్డగోలుగా ఆస్తి పన్ను వసూలు చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని, వడ్డీ పేరుతో అపరాధ రుసుం వేయడం రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ డిమాండ్ చేశారు. సగటు మానవుడు నగరంలో జీవితం కొనసాగేలా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నుల బిల్లు చూసి పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు భారీగా వస్తున్న బిల్లుపై వడ్డీ పేరుతో మరింతగా ఆర్థిక భారాలు వేయడం ఏమాత్రం సమర్థనీయం కాదు అని తెలిపారు. జిల్లా మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకుని ఆస్తి పన్నులు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. వెంటనే ఆస్తి పన్ను వసూళ్ళ పై కమిషనర్ కలుగజేసుకొని స్లాట్ సిస్టమ్ మార్చి ప్రజలపై భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఏ జాబ్బర్, మీరా సాహెబ్, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, నగర నాయకులు బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, భద్రం, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ‘ప్రజలకు వేగంగా ప్రభుత్వ సేవలు’

- ‘మునగనూరులో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రారంభం’

**తుర్కయంజాల్, మార్చి 14:** ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. జీహెచ్ ఎంసీ ఆదిభట్ల సర్కిల్ పరిధి మునగనూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయంజాల్, రాగన్నగూడ, మన్నెగూడ, తొర్రూరు, మునగనూరు ప్రజలు తమ రిజిస్ట్రేషన్ల కోసం గతంలో వనస్థలిపురం దాకా వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై ఆ ప్రయాస తగ్గనుందని పేర్కొన్నారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు సులభతరం చేయాలన్న లక్ష్యంతో మునగనూరులో కార్యాలయం ఏర్పాటుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రజలకు సమయం, ఖర్చు రెండు తగ్గనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగంగా ప్రభుత్వ సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మునగనూరు రిజిస్ట్రేషన్ కార్యాలయం రాకుండా కొందరు అడ్డుకునే ప్రయత్నం చేశారని... ప్రజల కోసం పట్టుబట్టి తీసుకొచ్చానని రంగారెడ్డి చెప్పారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అవినీతి లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సబ్ రిజిస్ట్రార్ విజయ్, కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, కొశికె ఐలయ్య, వేముల అమరేందర్ రెడ్డి, రేవల్లె యాదగిరి, దోమలపల్లి అంజయ్య, డా.రాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బిజెపి కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ గా ఎన్నుకోబడ్డ సందర్భంగా కొలను శంకర్ రెడ్డిని బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, రవి కుమార్, సుధాకర్, సూర్య ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్యామా వినోద్ బాబు తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**





## డ్రైనేజీల మధ్యలోనే కరెంట్ స్తంభాలు..!

క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీ లో డెవలప్మెంట్ వర్క్స్ ఇష్టారాజ్యంగా ఉంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్య ధోరణిలో నిర్మించిన డ్రైనేజ్ లు పుర అభివృద్ధికి ,మంత్రి ఉత్తమ్ పుర అభివృద్ధి ఆశయ సాధనకు ఆటంకంగా మారుతున్నాయి. పుర అభివృద్ధి కొరకు మంత్రి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నా కొందరు నిర్లక్ష్య, అధికారుల పర్యవేక్షణ లేమితో అభివృద్ధికి ఆటంకంగా మారింది. మున్సిపాలిటీలో డ్రైనేజీల నిర్మాణ పనుల్లో నాణ్యత కొరవడుతోందనే విమర్శలు వస్తున్నాయి. డ్రైనేజీల మధ్యలోనే కరెంట్ స్తంభాలు ఉంటున్నాయి. చెత్తాచెదారం వస్తే ఆ స్తంభాలకు తట్టుకుని మురుగు నీరు రోడ్డుపైకి వచ్చే పరిస్థితి నెలకొంది.ఈ విషయం ఆఫీసర్లకు తెలిసినా పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి.పురపాలక లోని చింతబండ నుండి నేరేడుచర్ల జాన్పహాడ్ ఆర్ అండ్ బీ రోడ్డు వరకు ఇటీవల వేసిన బీటీ రోడ్డు ప్రక్కన నిర్మించిన డ్రైనేజ్ కాలువ నిర్లక్ష్య ధోరణికి పరాకాష్టగా మారింది. అది కాస్త కరెక్ట్ గానే జరిగిన నిర్మాణాలలో గమ్మత్తు జరిగింది. అక్కడ ఉన్న వీధి దీపాల విద్యుత్ స్తంభాలను మాత్రం మురికి కాలువ మధ్యలోనే ఉంచి నిర్మించారు. ఇది చూసిన వారంతా ముక్కున వేలు వేసుకుంటున్నారు. మురికి మీరు పారేదేలా అంటూ.? నిర్మాణాలు చేసిన వారి నిర్లక్ష్యం పై గుసగుసలాడుకుంటున్నారు. గతంలోను ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ఉన్న డ్రైనేజ్ ల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, నిర్లక్ష్య దోరణిలో డ్రైనేజ్ నిర్మాణం ఉందని క్రైమ్ మిర్రర్ లో కథనం వచ్చిన నేటికి పరిష్కారం శూన్యం.. కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన పరిస్కరిస్తాం అని పేపర్ స్టేట్ మెంట్ ఇచ్చి కన్నెత్తి చూడకపోవడం శోషనీయం. ప్రస్తుత పాలకులు, అధికారులు అయినా స్పందించి సమస్యను పరిష్కరిస్తారా.. లేదా... వేచి చూడాలి.

**డ్రైనేజ్ సమస్యను పరిష్కరిస్తాం.. మున్సిపల్ కమిషనర్ నాగరాజు**

డ్రైనేజ్ నిర్మాణం నేను రాకముందే పూర్తయింది.ఈ మధ్యనే సమస్య నా దృష్టికి వచ్చింది, కాంట్రాక్టర్ ఆకస్మిక మరణం వలన సమస్య పరిష్కారానికి సమయం పడుతుంది. మున్సిపల్ చైర్మన్ తో మాట్లాడి విద్యుత్ అధికారుల సహకారంతో స్తంభాలను తొలగిస్తాము .ఇలాంటి సమస్యలు మరల పునరావృతం కానివ్వం అని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు.

# పేదల కండ్లల్లో వెలుగు.. ఉచిత కంటి వైద్య శిబిరాలు

(మొదటి పేజీ తరువాయి)

1970 మందికి విజయవంతంగా కంటి పరీక్షలు చేయించారు. వీరిలో రెండు కండ్లు ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళు చాలామందే ఉన్నారు. కంటిచూపు సమస్యతో తమ పనులు కూడా తాము చేసుకోలేని స్థితిలో ఉన్న వృద్ధులకు, మహిళలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ బాసటగా నిలుస్తుంది. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు పేదల కండ్లలో వెలుగులు నింపుతున్నాయి.

**ల్యాబ్ ఆన్ వీల్స్ తో ప్రజల వద్దకే వ్యాధి నిర్ధారణ పరీక్షలు....**

ఉచిత కంటి వైద్య శిబిరాలలో మరో ముందడుగు పడింది.ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు చేయించుకోవడానికి వస్తున్న కొంతమందికి వివిధ కారణాలవల్ల కంటి ఆపరేషన్లు చేయలేకపోతున్నారు. కంటి పరీక్ష వైద్యులు ఈ పరిస్థితిని అర్థం చేసుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న ఆలోచన చేసి ల్యాబ్ ఆన్ వీల్స్ తో ప్రజల వద్దకే వ్యాధి నిర్ధారణ పరీక్షలకు శ్రీకారం చుట్టారు.

**మొబైల్ ల్యాబ్ కం ఆస్పత్రి అందుబాటులోకి....**

ఇతర ఏ అనారోగ్య సమస్యలు ఉన్న కూడా వాటిని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల దగ్గరే పరీక్షించే విధంగా మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిని అందుబాటులోకి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీసుకొస్తున్నారు.కంటి పరీక్షలతో పాటు ఇతర పరీక్షలు కూడా ఈ మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిలో చేస్తారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సలహా మేరకు అవసరమైతే వారికి ఏఏ మందులు వాడాలనే సూచనలు కూడా ఇస్తారు.దీంతో ఇప్పటివరకు కేవలం కంటి పరీక్షలకే పరిమితమైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు శిబిరానికి వచ్చిన పేషెంట్ ఏఏ వ్యాధుల వల్ల ఇబ్బంది పడుతున్నాడనే సమాచారాన్ని కూడా ఈ మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రి ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చు.




**లినేడే 13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం...**

మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల గ్రామ ప్రజలకు ఇప్పటికే ఒకసారి నాంపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 1028 మందికి పరీక్షలు జరిపి వారిలో 229 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వృద్ధుల కళ్ళల్లో వెలుగు నింపారు .మరోసారి మునుగోడు లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నేడు నాంపల్లి మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నుండే మొబైల్ ల్యాబ్ కమ్ ఆసుపత్రి సేవలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కల్పిస్తున్నారు.తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ నియోజకవర్గంలోని నిరుపేదలు అనారోగ్యంతో బాధపడకుండా ఉండాలని, వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాల ఆరోగ్యంగా ఉంటాయని, కుటుంబాల ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే నానుడిని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిజం చేస్తున్నారు.

# ప్రశాంతంగా ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం






మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 14: మిర్యాలగూడ పట్టణంలో శనివారం ఎస్ఎస్సి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన 12 పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్ల మధ్య లాంగ్వేజ్1 తెలుగు పేపర్ నిర్వహించారు. మొత్తం 2,863 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి డి. ధర్మానాయక్ తెలిపారు.పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెంట్ మేరీ బాలికల హైస్కూల్, భారత్ హైస్కూల్, హౌసింగ్ బోర్డు కాలనీ చైతన్య హైస్కూల్, బకల్వాడ జడ్పీ హైస్కూల్, ఎస్పీఆర్ హైస్కూల్, కాకతీయ కాన్సెప్ట్ హైస్కూల్, సంతోష్‌నగర్ అభ్యాస్ టెక్నో హైస్కూల్, కృష్ణ కాలనీ శ్రీ చైతన్య హైస్కూల్, సంతోష్‌నగర్ శివాని హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.మండల విద్యాధికారి డి. ధర్మానాయక్, నల్గొండ జిల్లా డీసీఈబీ సెక్రటరీ స్క్వాడ్ అధికారులు కే. శ్రీనివాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించగా, విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం మాత్రమే పరీక్ష హాల్లోకి అనుమతించారు. కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించగా, పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షల సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేశారు.